YBS1-4-TE

# దేవునితో నిత్యత్వాన్ని గడప గలమని మీకు కచ్ఛితంగా ఎలా తెలుస్తుంది? -

# కార్యక్రమం 1.

**అనౌన్సర్:** ఈ రోజు the John Ankerberg Show లో తరచుగా అడగబడే ముఖ్య మతపరమైన ప్రశ్న: దేవునితో నిత్యత్వాన్ని గడప గలమని మీకు కచ్ఛితంగా ఎలా తెలుస్తుంది? అనే దానిని చర్చించనై యున్నాము.

**డా. ఎర్విన్ లట్జర్. :** చనిపోయిన ఒక నిమిషం తర్వాత మీరు క్రీస్తు యొక్కయూ, పరలోకం యొక్కయూ సౌందర్యాన్నీ, మహిమనూ చూడాలి. లేదా మరొక దాన్ని దేనినో చూస్తారు, అదేమిటనేది మీరు నేడు ఊహించుకోలేరు. దాన్ని గురించి మీరు ఆలోచించినప్పుడు మన మనస్సులో ఉదయించే ముఖ్యమైన ప్రశ్న: "నేను నిత్యత్వాన్ని ఎక్కడ గడుపుతాను?".

**అనౌన్సర్:** ఈ ప్రశ్నలకు జవాబిచ్చేందుకు మన కార్యక్రమములో Dr. Erwin Lutzer యున్నారు. వీరు Chicago, Illinois లోని మూడి మెమోరియల్ సంఘములో సీనియర్ పాస్టరుగా పరిచర్య చేస్తున్నారు. ఈ యన ప్రశ్నలకు జవాబిస్తారు:

మొదట తాము క్రైస్తవులమని చెప్పుకొని ఆ తరువాత జీవితంలో క్రీస్తుపై విశ్వాసాన్ని వదిలివేసిన వారిని గురించి బైబిలు యేమని చెబుతున్నది?

తన పాపాలను ఒప్పుకోకుండా క్రైస్తవుడు మరణిస్తే, దేవుడు అతనికోసం చేసిన క్రియ మొత్తం రద్దవుతుందా?.

ఈరోజు రేపు నిరంతరం, మనం రాక్షనలోనే ఉన్నామని మనకు కచ్ఛితంగా ఎలా తెలుస్తుంది?

John Ankerberg Showలో ఈ ప్రత్యేక కార్యక్రమానికి మిమ్ము్మను ఆహ్వానిస్తున్నాం.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : స్వాగతం, దేవునితో నిత్యత్వాన్ని గడుపుతామని కచ్చితంగా ఎలా తెలుస్తుందనే అంశాన్ని చర్చిస్తున్నాం. దీన్ని కచ్చితంగా తెలుసు కోవాలని అందరూ ఆశిస్తుంటారనుకుంటాను. కచ్చితంగా ఎలా తేలుస్తుందాన్నదే ప్రశ్న. క్రీస్తునందు విశ్వసించి నీతిగా తీర్చబడడమనే అంశాన్ని చర్చించాము. ఐతే, ఇవి మర్మమైన మాటలు, Erwin, దీనిని కొంచం దీనిని వివరించండి. మనం దేన్ని గురించి చెప్తున్నాం? ఎందుకిది ముఖ్యం? దీనిని వివరించండి.

డా. ఎర్విన్ లట్జెర్. : ఇదిగో చూడండి పరలోకం చేరేందుకు మనలో పవిత్రత ఉండాలని తెలుసుకున్నాం. అది విభ్రాంతి కలిగిస్తుంది. పరిపూర్ణులం కాదని మనందరికీ అనుభవ పూర్వకంగా తెలుసు. అందరం పాపులమే. ఐతే, శుభవార్త ఏంటంటే, మన నమ్మకాన్ని క్రీస్తుపైకి బదిలీ చేస్తున్నప్పుడు, మన పాపాల్ని తీసుకుని తన నీతినిస్తాడు గనుక, దేవుని దృష్టిలో మనం పరిపూర్ణుల మౌతాం.

ఉదాహరణకు, మీకొక మాదిరిని చూపిస్తున్నాను. మీ పుస్తకాన్ని తీసుకుంటున్నాను. Chicago లో ఒక వ్యక్తి ఎయిడ్స్ తో చనిపోయాడు. అతడు పురుషులతో సభోగించే వ్యభిచారి, ఐతే క్రీస్తు రక్షణ నగీకరించి, మీరు మనస్సును పొంది, క్షమించే దేవుని అద్భుత కృపను గూర్చి చక్కని శాక్ష్య మిచ్చేవాడు. సరే, ఈ పుస్తకం Roger జీవిత కధను తలంచుకుందాం. దీనిని చదివితే కేవలం అపవిత్రత, పాపం, మోసం, వ్యబిచారం, అవిదేయతలు మాత్రమే కనపడతాయి. అది నిజంగా అసహ్యపు గ్రంధం.

ఐతే ఇక్కడ మరొక పుస్తక మున్నదని మనం ఊహించుకుందాం, జాన్, దానిపేరు యేసు క్రీస్తు జీవిత కధ. పుస్తకాన్ని తెరుస్తాం. సౌందర్యం, విధేయత, పరిపూర్ణతలు నిడిన జీవితం. ఆ తరవాత యేసు తన పుస్తకంలోని

పేజీలన్నిటినీ తీసివేసాడనుకోండి. ఆ తరువాత ఇక్కడ, Roger యొక్క ఈ పుస్తకాన్ని తీసుకుని యేసు Roger తో చెప్పాడనుకోండి, "నీ పుస్తకంలోని అంశాలన్నిటినీ తొలగిస్తున్నాను. ఈ పేజీలను లాగివేస్తాడు. పైని అట్టలు మాత్రం ఇవ్వు". Roger యేసుకు అట్టల నిచ్చాడు. యేసు తన పేజీలను Roger పుస్తకంలో పెట్టాడు. ఇప్పుడు ఏం జరిగింది? అట్టపైన Roger జీవిత కథ అని రాసియుంది. ఐతే లోపల ఏమి యున్నది? అద్భుతం, సౌందర్యం, పరిపూర్ణత, విధేయత, పరిశుద్ధత, దేవుని యొక్క నీతి. నిజానికి పుస్తకు సౌందర్యానికి దేవుడే ముగ్ధుడై పోయాడు. ఇదే సువార్త. శిలువపైన యేసు క్రీస్తు మనకు మారుగా తన ప్రానాన్నే ధారా పోశాడు. ఆ కృప వలన మనం రక్షింప బడ్డాము. విశ్వాసం వలన నీతిగా తీర్చబాడటం ఇదే. యేసు చేసిన పని వలన మనం నీతిమంతులముగా తీర్చ బదినామని అర్ధం. పరలోకంలో దేవుడు మనకొరకు చేసిన ప్రకటన ఇది.

ఐతే ఈనాటి కార్యక్రమంలో, రక్షణలోని మరొక అంశాన్ని గురించి చర్చించబోతున్నాం. ప్రజలు క్రీస్తును రక్షకునిగా అంగీకరించినప్పుడు దెఉవుదు వారి హృదయాలలో జరిగించే క్రియను గురించి ఇక్కడ మాట్లడబోతున్నాం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది ప్రజలు, "నీతిగా మార్చబడట మనేది దేవుడు నాకొరకు నిత్యకాలానికి చేసే ప్రకటన ఐతే, క్రీస్తు మూలంగా నేనిక పాపిగా ఎంచబడను" అంటున్నారు. లేదా, బదిలీ జరుగుతుందని చెప్పొచ్చు. నేను చేసిన పాపం క్రీస్తుకు బదిలీ చేయబడి. క్రీస్తు వేల చెల్లిస్తాడు. సిలువ పైన వేల చెల్లించాడు. సత్యమేమంటే, యేసు క్రీస్తు నీతి, పరిపూర్ణత, ఆయన జీవితం, నీకూ నాకూ చట్ట పరంగా ఇవ్వబడింది. ఇదే ప్రకటన. క్రీస్తులో దేవుని ముందు నిల్చున్నాను. Doger జీవిత చరిత్రలోని పుటలు ఇక్కడ బదిలీ చేయబడ్డాయి. roger పుస్తకంలోకి యేసు జీవితంలోని పేజీలు మార్చ బడినాయి. దేవుని ముందు

పరిపూర్ణులుగా క్రీస్తులో నిల్చుని యున్నాం. ఐతే ప్రజలు, చట్ట బద్ధమైన ప్రకటన మాత్రం జరిగిందంటారు. అది మనలో మరేదైనా జరిగిందా అని తెలుసుకోవాలనుకుంటున్నారు.

డా. ఎర్విస్ లట్జేర్. : కచ్చితంగా

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మరలో చెబితే, ఈ నూతన జన్మ సంగతేమిటి?

డా. ఎర్విస్ లట్జేర్. : ఇదిగో, యేసు చెప్పిన మాటల్ని వినండి. ఔను, ఈ విషయంలో ఆయన చెప్పింది వినాలి. నికోదేము, అతడు ఒక పరిసయ్యుడు- పరిసయ్యులు చాలా విషయాల్లో ఎంతో మంచివారు. వారుకూడా పాతించలేని ధర్మ శాస్త్ర నిబంధనల్ని ప్రేమించే వారు. నిబంధనల బరువును వారు ప్రజల పైన మోపారు. మతాచారాలను ప్రజలపై మోపడం వాకిష్టం. నిబంధనలన్నిటినీ పాటించడం ఎవ్వరి వలనా కాదు. ఐతే యితడు దేవుని ప్రేమిస్తున్నాడు. రాత్రివేళ యేసు వద్ద కొచ్చాడు. తనరాక ఎవ్వరికీ తెలియ కూడదన్నట్లుగా ఇది సూచిస్తున్నది. అతడు, "దేవుని యొద్దనుండి వచ్చిన బోడకుడవు, దేవుడు తోడై యుంటేనేగాని ఇలాంటి అద్భుతాలు ఎవ్వరూ చేయలేరని" చెప్పాడు. [యోహాను 3:2] ఇక్కడ యేసు, అడగకుండానే దీన్ని గురించి మూడవ వచనంలో చెప్తున్నాడు. దీన్ని అందరూ జాగ్రత్తగా గమనించాలి. "క్రొత్తగా జన్మిస్తేనే గానీ ఎవ్వరూ దేవుని రాజ్యాన్ని చూడలేరని" చెప్పాడు. [యోహాను 3:3]

జాస్, ఒక రోజు ఒక వ్యక్తి నాతో "నేను క్రైస్తావుడను ఐతే తిరిగి జన్మించలేదు"అన్నాడు. ఇక్కడ ఏం చెప్ప దలచానంటే, మీరు క్రొత్తగా జన్మిస్తానేగాని, దేవుని రాజ్యమును చూడలేరని యేసు మునుపే చెప్పాడు గనుక, మీ దేవుని రాజ్యానికి వెళ్ళ లేరు. ఇక్కడ, యేసు చెప్తున్నా అంశం నికోదేముకు అర్థం కాలేదు. వెంటనే స్త్రీల గర్భాన్ని గురించి ఆలోచించి, "ముసలివాదేలా జన్మించ గలడు? రెండవ మారు తల్లి గర్భము నందు ప్రవేశించి

జన్మించాగాలడా?"అన్నాడు. అందుకు యేసు, "నీటి మూలముగా, ఆత్మ మూలముగా జన్మించితేనే గాని ఎవ్వరునూ దేవుని రాజ్యములో ప్రవేశింపలేరు" అన్నాడు [యోహాను 3:4-5].

ఇక్కడ, మన మా వాక్యాన్ని చదివిన వెంటనే, కొందరు ఇది బాప్తీస్మాన్ని సూచిస్తున్నదనుకుంటున్నారు. ఐతే ఇది బాప్తీస్మాన్ని తెలియ జేయడం లేదు. నికోదేము ఈ అంశాన్ని బాప్తిస్మమని తలంచ లేదని నేను మీకు సవినయముగా తెలియజేసు కుంటున్నాను. యేసు అతనికి ఇదంతా తెలుసు ననుకున్నాడు. నీటిలోనూ, ఆత్మలోనూ తిరిగి జన్మించాలని యేసు అన్నప్పుడు నికోదేము యేమని తలంచి ఉంటాడు? యేహెజ్కేలు 36:25 లోని ప్రవచనాల్ని తలంచి ఉంటాడు. "మిమ్మును పవిత్ర పరచెదను మీమీద శుద్ధజలము చల్లెదను. నూతన హృదయమును మీకిచ్చి నూతనీకరించేదను". బైబిలులో రక్తంతో దేవుడు శుద్ధీకరించడం, పలుమార్లు దైవాత్మ క్రియకు జోడించబడుతుంది. ఇక్కడ నీటి బాప్తీస్మాన్ని గురించి యేసు చెప్పడం లేదని నేను తలుస్తున్నాను. నిజానికి పాతనిబంధనలో ప్రజలకు బాప్తీస్మము లేదు. యాజకుడు తన చేతులను కాళ్ళను కడుక్కుంటాడు. మామూలు మనుష్యులకు బాప్తీస్మాలు లేవు. కనుక, బాప్తీస్మం పొందాలని నికోదేముకు తెలిసి ఉండాలని యేసు ఎదురుచూసి ఉండడు. ఐతే పాత నిబంధనలో కూడా దేవుడు ప్రజల మనసులను మార్చాడనే సంగతి నికోదేముకు తప్పకుండా తెలిసే యుంటుంది. దీనిని కొన్నిసార్లు "శుద్ధ జలమును చల్లడం, అపవిత్రతను తీసి వేయడం" అన్నారు.

నిజానికి బైబిలు అనువాదాలు కొన్నిటిలో "మీరు నీటిలోనూ, ఆత్మలోనూ జన్మించితేనేగాని పరలోక రాజ్యము లోనికి ప్రవేశింపలేరు"అని యున్నది. కనుక ఇక్కడ ఏం చెప్పుతున్నామంటే, దేవుడు ఒకని నీతి మంతునిగా తేర్పు తీర్చినప్పుడు, అదే సమయంలో అతనిలో ఏదో మార్పు జరుగుతుంది. అతడు తిరిగి జన్మిస్తాడు.

మరొక క్రొత్త నిబంధన పదం, నూతన జన్మ. ఇది యాభై డాలర్ల పదం. దీన్ని ఇలా వివరించి చెప్పవచ్చు.. దేవుడు మనిషిలో ఒక అద్భుత క్రియను జరిగించి, ఆఉఅన కున్న నూతన స్వభావానిస్తాడు. దేవుని జీవం స్వభావం మనిషిలోకి ప్రవేశిస్తాయి. ఇక్కడ ఈ అంశాన్ని స్పష్టంగా చెప్పబోతున్నాను. మీరు తిరిగి జన్మించిన తరువాత, మీరు తిరిగి జన్మించాక ముందు మీలో లేనిదేదో ఇప్పుడు మీలోకి వచ్చి చేరుతుంది. "ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను, ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను" (2 కోరింథీ 5:17)అని బైబిలు చెబుతుంది. కనుక మనకు క్రొత్త హృదయం ఇవ్వబడుతుంది. ఇది, "ఓ ప్రజలారా యేసు క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన తర్వాత మా ఇష్టం వచ్చినట్లు జీవించ వచ్చునని" బోధించే వారికి ఇద జవాబుగా పనిచేస్తున్నది. ఇలాంటి అపాయం ఈ సంగతుల్లో తప్పక ఉంటుంది. ఐతే గుర్తుంచుకోండి ఇకపై మనం ఇష్టం వచ్చినట్లు జీవించము. మనకు క్రొత్త కోరికలతో క్రొత్త హృదయం ఇవ్వబడింది. మీరు జన్మిస్తేనేగాని దేవుని రాజ్యాన్ని చూడలేరని యేసు చెప్పెను. [యోహాను 3:3]. కనుక, క్రొత్తగా జన్మించని ప్రజలు ఈ రోజు దానిని చాలా జాగ్రత్తగా ఆలకించాలి ఎందుకంటే ఇది యేసు చెప్పిన మాట.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ క్రొత్తగా జన్మించే అద్భుతానికి మనం కొంత సహాయపడలేము.

డా. ఎర్విస్ లట్జెర్. : దైవాద్భుతాలకు వేటికీ మనం సహాయపడలేము. దేవుడు ఈ లోకాన్ని సృష్టించాలని తలంచి నప్పుడు, ఒకవేళ మన మక్కడ ఉన్నా- మన మక్కడ లేము- నక్షత్రాలని సమస్తాన్నీ సృష్టించడం నాకు చాలా పెద్ద పని, కనుక కొంచం సహాయం చేస్తారా అని ఆయన అడగడు.

ఈ కథ నాకు చాలా ఇష్టం. Billy Graham బృందంలో 1954 లో పాటలు పాడిన గాయకుడు George గురించి నా పుస్తకంలో వ్రాసాను. నక్షత్రాలను ఆకాశంలో ఉంచడం పెద్ద అద్భుతమని పాడాడు. అతడి పాటను అపార్థం చేసుకున్న ఒకామె కూటం తర్వాత వచ్చి"Shea గారు! ఆకాశంలో అమెరికా నక్షత్రాలను నిలిపిందని ఎందుకు

పాడారన్నది". నిజమే, అమెరికా కొన్ని అద్భుత కార్యాలను చేసింది, మనిషిని చంద్రునిలోకి పంపింది. ఐతే దీనిని వింటున్న సైంటిస్టులలో ఒక్కరు కూడా, లేబరోటరీలోకి వెళ్లి ఒక మధ్యాహ్నమంతా పనిచేసినా ఒక్క చిన్న ఖనాన్ని కూడా సృష్టించ లేరు. దేవుడు మనలో ఏదైనా క్రొత్త దాన్ని సృష్టిస్తే దానికి మనము సహాయపడలేము. మనం క్రీస్తును విశ్వసిస్తున్నాము, మనలో క్రొత్త దాన్ని సృష్టించేందుకు ఆయనకు అనుమతి నిచ్చి కృతజ్ఞతతో ఉన్నాం. ఐతే మొత్తంగా చూస్తె ఇది దేవుని అద్భుతమే. ఇది తక్షణ అద్భుతం, కాలంలో ఒక్క క్షణంలో జరుగుతుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : చిన్న విరామం తీసుకుందాం, Erwin, తిరిగి వచ్చిన తర్వాత, కొన్ని సత్కార్యాలను చేసి తాము నూతనంగా జన్మించామని పొరపాటుగా తలుస్తున్న ప్రజలు ఎలాంటి అపాయంలో పడతారని మీరు తలుస్తున్నారో ఆ సంగతుల్ని చెప్పాలి. వేదిక పిలుపుకు ప్రజలు ముందుకు వస్తారు. తమ చేతులు ఎత్తి చూపిస్తారు, కొన్ని సార్లు ప్రార్ధనలు కూడా చేస్తారు. నిర్ణయాల కార్డుపై సంతకాలు పెట్టినా రక్షణ మాత్రం దొరకదు. దొరికిందనుకుంటారు, దొరకలేదు. ఈ అంశాన్ని ఎంత ముఖ్యమైనదో గుర్తించారను కుంటున్నాను. మేమేం చెప్పబోతున్నామో అనెదురు చూస్తున్నారేమో. కనుక చూస్తూనే ఉండండి మళ్ళీ వచ్చేస్తాం.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : 10:19 మంచిది, మళ్ళీ వచ్చాం. ముఖ్యమైన అంశాన్ని Dr. Erwin Lutzer తోటి చర్చిస్తున్నాము. దేవునితో నిత్యత్వాన్ని మనం గడుపుతామని కచ్చితంగా ఎలా తెలుస్తుంది? - అందరికీ దీన్ని తెలుసుకోవాలనే ఆశ ఉంటుంది. ఈ అంశాన్ని చర్చిస్తుండగా, ప్రజలు చేసే కొన్ని తప్పుల్ని గురించి కూడా చర్చిస్తాం. మనం మానవులంగా జన్మించా మనేది స్పష్టమైన వాస్తవం, రెండు ముఖ్యమైన అంశాలు

దీనిలో ఉన్నాయి. ఆసక్తికరంగా, నూతన జన్మలో కూడా రెండు అంశాలు ఉన్నాయని బైబిలు బోధిస్తున్నది. దీనిని వివరించండి.

**డా. ఎర్విస్ లట్జేర్. :** మొదటిగా, తల్లి తండ్రి కలుసుకున్నప్పుడు, తండ్రి తన వంతుగా పురుష కణాన్ని తల్లి అండాన్ని అందజేస్తుంది, ఇవి రెండూ కలిసి గర్భస్థ శిశువు ఏర్పడుతుంది. అదేవిదంగా యేసు నూతన జన్మ గురించి చెప్పినప్పుడు, రెండు సంగతులు ఇక్కడ ఒకటిగా కలుస్తాయి. మొదటిది, దేవుని వాక్యం, వాక్యం ద్వారా జన్మించా మంటున్నది. రెండవది, దైవాత్మ. కనుక దేవుని వాక్యం, దైవాత్మలు కలిసి మన హృదయాల్లో ఒక అద్భుతాన్ని జరిగిస్తాయి. ఈ అద్భుతాన్ని మనం స్వశక్తితో చెయ్యలేము. అది దేవుని పని. నిజానికి, మీరు తిరిగి జన్మించాలని యేసు అన్నాడంటే, గ్రీకు భాషా ప్రయోగమును బట్టి మీరు పైనుండి జన్మించాలని అర్థం. కనుక దీన్ని రోజు వింటున్న ప్రజలకు దేవుని యొక్క అద్భుతం అవసరం. ఆ అద్భుతాన్ని నేను అనుభవించాను. మీరూ అనుభవించే ఉంటారు. అది లేకుండా యవ్వరునూ దేవుని రాజ్యమును చూడలేరు. ఇవి యేసు క్రీస్తు మాటలు [యోహాను 3:3].

**డా. జాస్ ఆంకర్ బర్గ్: :** చిన్నపిల్లల్లో తల్లిదండ్రుల పోలికలు ఆసక్తికరమైనవి. పుట్టిన బిడ్డను చూసిన వెంటనే తల్లి పోలిక, తండ్రి పోలిక అనేస్తాం. పోలికలు కనబడతాయి. అది నిజం. అది నిజం. ఆత్మ ప్రకారం అది నిజమా?

**డా. ఎర్విస్ లట్జేర్. :** ఔను. నిజానికి, దాని ఫలితంగా మనం దేవునిలాగుండాలి. మనం దేవునిలాగుండాలని బైబిలంటున్నది. దేవుని గుణ లక్షణాలు కొన్ని మనలో ఉండాలి. అనగా, ప్రేమ, సంతోషం, సమాధానం. పరిశుద్ధాత్ముడు మన హృదయాల్లో నాటే లక్షణాలన్నీ ఉండాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : నీతి లక్షణాలు.

డా. ఎర్విన్ లట్జెర్. : దేవుని యొక్క నీతి లక్షణాలు. అనగా, మనం దేవునిలా మారిపోతామనుకో కూడదు. ఏదో మాయా మంత్రాలతో చిన్న దేవుళ్ళుగా మారి లోకంలో తిరుగుతూ ఉండము. కాదు, ఇప్పటికీ, నిత్యకాలం మానవులు గానే మిగులుతాం. ఐతే, దేవుడు తన స్వభావాన్ని మనలో పంచుకుంటుండగా, ఈ లోకంలో మనకు నిరంతర సమస్యలు, పాపాలు ఉన్నప్పటికీ, మనం ముందుకు కదలి దేవునిలా మారే అవకాశం ఉన్నదని తెలుసుకోవడం ఎంతో ఆనందకరం కదా!.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : తర్వాతి అంశానికి వెళ్దాం. మీరు వ్రాసిన పుస్తకంలో ప్రజలకు కొన్ని హెచ్చరికలనిచ్చారు. వేదిక వద్దకు ముందుకు వచ్చారన్నారు. చేతు లెత్తారన్నారు. ప్రార్థించా రన్నారు. రక్షణ పొందలేదన్నారు.

డా. ఎర్విన్ లట్జెర్. : ఔను. మరో అంశాన్ని చూద్దాం. బాలల సంగతి చూద్దాం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : సరే

డా. ఎర్విన్ లట్జెర్. : ఒక బాలుడు క్రైస్తవ గృహంలో పెరిగాడు. క్రీస్తును అంగీకరించాలని అతడికి చెప్పారు. బాలుడు ప్రార్థించాడు. ఐదారేళ్ళ పిల్లవాడు, పెద్దవాడైన తర్వాత తానూ రక్షణ పొందాడో లేదో అతడికే సరిగా తెలియలేదు. తల్లి దండ్రులన్నారు, "లేదు, లేదు, నీవు ఐదేళ్ళ వయస్సులో ప్రార్థన చేసి క్రీస్తును అంగీకరించావు". ఒక సంగతి స్పష్టంగా చెబుతున్నాను, ఐదేళ్ళ బాలలు రక్షణ పొందుతారని నాకు నమ్మక ముంది. ఐతే, జ్ఞానులైన తల్లి దండ్రులు పిల్లలతో, "చూడూ, నమ్మకం లేకుంటే, సరి చేసుకో, క్రీస్తుపై ఇప్పుడు నమ్మకం నిలుపుకో. నీ రక్షకునిగా ఒప్పుకో తత్ఫలితంగా నీకు ఆయనపై విశ్వాసం కలుగుతుంది" అంటారు.

సొంత సాక్ష్యాన్ని చెబుతున్నాను, ఇది నిజం. నేను క్రైస్తవ గృహంలో పుట్టి పెరిగాను, ప్రతీ రాత్రీ క్రీస్తును నాలోకి రమ్మని ప్రార్థించాను, నాలో ఏమార్పూ కనపడలేదు. నా ప్రవర్తన మర లేదు. నేను రక్షింప బడలేదు, ఎక్కడికి వెళ్ళను? ఏం చెయ్యాలి? నాకు పద్నాలుగేల్లప్పుడు తల్లి దండ్రులు, "నువ్వసలు క్రీస్తును నమ్మావో లేదో మాకే సరిగా తెలియదన్నారు". ప్రయత్నించాను గాని రక్షణ దొరకలేదన్నాను."నువ్వు ఏం చయ్యాలో ఇప్పుడు తెలుసుకో, ఇది విశ్వాసపు అడుగు" అన్నారు. క్రీస్తును మన హృదయంలోకి ఆహ్వానించడ మనేది ఇక్కడ సరైన మాట కాదని తెలుసు కున్నాను. దీని గురించి ఎప్పుడో ఒకప్పుడు తప్పకుండా మాట్లాడదాం, జాస్! దీన్ని తరచుగా వాడతారు గాని ఇది తగిన మాట కాదు. కొన్ని సార్లు చిన్న పిల్లలు అడుగుతుంటారు. ఆ క్రీస్తు మనలోని క్రీస్తే, మన రక్తంతో తడిసి పోతాడా? ఆ మాటను అక్షరాలా తీసుకుంటున్నారు. సరైన మాటను ఇలా చెప్పాలి. పాపులకు బదులుగా యేసు సిలువపై మరణించాడు. మీ పాపాలను మోసిన వానిగా ఆయనను అంగీకరించండి. పద్నాలుగేళ్ళకు నేనలా చేసినప్పుడు, రక్షణ దొరికిందనే నమ్మకం కుదిరింది.

కనుక, పిల్లల లోంచి ప్రమాద మున్నది. కూటంలో ప్రజలు వేదిక వద్దకు వెళ్ళడం మరొక ప్రమాదం. ఇది సున్నితమైన అంశం. ఔనా? ఐతే పాష్టరు ముందుకు రండని ప్రజలకు పిలుపు నిస్తున్నాడు. ఇది పెద్ద సమస్య. మొదటిగా, ఒక వ్యక్తి నా స్వభావం కలిగి ఉండి, అన్ని వందల మందిలో ముందుకు వెళ్లేందుకు సిగ్గు పడుతుంటే?

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ముందుకు వేల్లలేమనుకున్నందుకు నరకానికి వెళ్ళడమే నయమనుకుంటారు.

**డా. ఎర్విన్ లట్జర్. :** జాస్, నా వ్యతిగత సాక్ష్యాన్నే చెప్పారు మీరు. పదకొండేళ్ళ వయస్సూలో నేనలాగే తలంచాను. రక్షణ కోసం ముందుకు వెళ్ళడం కంటే నరకానికే వెళ్తానన్నాను, చిన్నప్పుడు. అతిథులు వస్తే

సిగ్గుతో మంచం క్రింద దాక్కున్న నన్ను మా సోదరీలు బైటకు లాగే వాళ్ళు. రెండవదిగా, మనం ముందుకు వెళ్ళగానే మనకు రక్షణ దొరుకుతుందని తలుస్తూ ఉంటాం. ఇది మనం చేసే మరో పొరపాటు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఇది ఎందుకు పొరపాటంటే, వేదిక ముందుకు వెళ్ళడం లేక, ప్రార్థించడం వంటి పనుల మీదనే వారు విశ్వాస ముంచుతున్నారు. పనిని మాత్రం నమ్ముతారు, క్రీస్తును నమ్మడం లేదు.

డా. ఎర్విన్ లట్జెర్. : ప్రార్థన మిమ్మును రక్షించదని చెప్పి విభ్రాంతి పరచదలచాను. ప్రార్థన ఎన్నడూ రక్షించదు. ఇప్పుడిక జాగ్రత్తగా వింటారు. విశ్వాసం రక్షిస్తుంది. విశ్వాసాన్ని క్రీస్తుపైకి బదిలీ చెయ్యాలి. "నన్ను జ్ఞాపకముంచు కొమ్మని సిలువపై చెప్పిన దొంగకూడా ప్రార్థించ లేదు". ఐతే, అది ప్రార్థనే ననుకుంటాను. "నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుము"[లూకా 23:43]. ఐతే ఆ దొంగ యేసును విశ్వసించాడు. మీరు సారిన మాటల్ని నూట పలక వచ్చు. నిర్ణయం తీసుకోవచ్చు. ఐతే మానవ హృదయం లోకి విశ్వాసం ప్రవేశించనే లేదు. ఇక్కడ మీకొక నిజమైన కధను చెప్పాలనుకుంటున్నాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : చెప్పండి

డా. ఎర్విన్ లట్జెర్. : కెనడాలో, ఒక వీధిలో నివసించే ప్రజల వద్దకు కొందరు వచ్చి, కొంత డబ్బు ఇస్తే చల్లని నీడ నిచ్చే చెట్లను మీ వీధిలో నాటుతా మన్నారు. ఇది మంచిదని ప్రజలందరూ ఒప్పుకున్నారు. వాళ్ళు వచ్చి డబ్బు వసూలు చేసి, చెట్లను నాటి వెళ్ళారు. కొన్ని వారాల తర్వాత మొక్కలన్నీ వాడి పోతున్నాయి. వీధి ప్రజలు నీళ్ళు పోస్తూ ఉన్నారు. చెట్లకు నీళ్ళు పోస్తున్న కొద్దీ మరింతగా వాడిపోతున్నాయి. చివరకు, వాళ్ళు ఏం మొక్కల్ని నాటారో చూడాలనుకొని, మొక్కల్ని పైకి లాగి చూడగా, అమ్మిన వాళ్ళు వేర్లు లేని వట్టి కొమ్మలను నెలలో నాటారని తెలిసింది. వేర్లు లేవు, ఏమీ లేవు. పరలోక మందున్న నా తండ్రి నాటని

మొక్కలన్నియో పెల్లగింప బడును. [మత్తయి 15:13]. ఇది కటినం కదా! కనుక నేడు, దీనిని వింటున్న మీరు, దీనిని వింటున్న మీలో పలువురు, ఓహో, ఏమని చెప్పను? పైకి పచ్చని ఆకులున్న చెట్లవలే ఉన్నారు. పచ్చని చెట్లలా గున్నారు గానీ, క్రింద వేర్లు లేవు. దేవుడు వారిని నూతనీకరించలేదు. తిరిగి జన్మించే అద్భుతమైన అవకాశాన్ని వారికివ్వలేదు. ఎందుకంటే వారెన్నడునూ- నాకీ మాట బాగా నచ్చింది- ఎన్నడూ రక్షణ పొందేలా విశ్వసించలేదు. ఒప్పుకుని ఉండవచ్చు, కార్డుపై సంతకం చేసి యుండవచ్చు. కనుక మనం చాలా జాగ్రత్తగా ఉండాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : రక్షించే విశ్వాస మేమిటి? దాన్ని జ్ఞాన యుక్తమైన విశ్వాసంతో పోల్చండి.

**డా. ఎర్విన్ లట్జెర్. :** ఇదిగో చూడండి, ఈ బల్ల యొద్ద కూడా ఒక ఉదాహరణ యున్నది. ఈ కుర్చీలో కూర్చుంటే, ఇది నా బరువును మోస్తుందనే నమ్మకం నాలో ఉన్నది. ఇది మనసులోని నమ్మకం. ఐతే, దీన్ని నేను నమ్ముతున్నానని కుర్చీలో కూర్చుంటే గాని నమ్మకం నిజం కాదు. నమ్మి కుర్చీలో కూర్చున్నప్పుడు, దేవునికి స్తోత్రం, జాన్, ఈ కుర్చీ విరగలేదు. ఔనా? అదేవిదంగా, ప్రజలంటారు, యేసును ప్రేమిస్తున్నాను, నమ్ముతున్నాను, రక్షకుడని నమ్ముతున్నాను. మానసికంగా దీనిని నమ్ముతారు. ఐతే, ప్రపంచంలో అధిక దూరమనేది హృదయానికీ, తలకూ మధ్యలో ఉన్నందున, విశ్వాసం ఇక్కడ బదిలీ చేయబడి పాపంలో ఉన్నామని మనము గుర్తించి ఆ నిస్సహాయ స్థితిలో, యేసు క్రీస్తుతో మనం, "నీవే రక్షించ గలవు, నన్ను రక్షించుము. నాకోసం చనిపోయినట్లు అంగీకరిస్తాను" అని చెబుతామనుకుంటాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మిగిలిన కొద్ది సమయంలో దీనిని వివరించేందుకు అరణ్యంలో మోషే స్వరాన్ని ఎత్తిన కధను ఇక్కడ చెప్పండి.

డా. ఎర్విన్ లట్జేర్. : ఇది అద్భుతం. ఇక్కడ మనం యోహాను మూడవ అధ్యాయాన్ని గురించి చర్చిస్తున్నాం. యేసు, నికోదేముతో, "అరణ్యములో మోషే సర్పమును ఎలాగు ఎత్తెనో, అలాగే విశ్వసించు ప్రతీవాడును నిత్యజీవము పొందునట్లు యేసు క్రీస్తు ఎట్ట బడవలెను"[యోహాను 3:14-15]మీకు ఒక కథ గుర్తున్నదా? అప్పుడొక తెగులు కలిగింది. ప్రజల అవిధేయతను చూసి కోపగించిన దేవుడు తెగులును పంపించాడు. ఏంచెయ్యాలని మోషే అడుగగా దేవుడు, సర్పాన్ని చేయించ మన్నాడు. ఇద ఇత్తడి సర్పం. స్తంభం మీద పెట్టిన సర్పాన్ని చూచినా ప్రతీవాడు చావకుండా బ్రతికాడు. [సంఖ్యా 21]. ఐతే, జాన్ వారిలో కొందరు శాస్త్రజ్ఞులు, కొదరు నాస్తికులు తప్పకుండా అప్పుడు ఈ విదంగా అతణ్ణి తప్పక అడిగే ఉంటారు, "ఇది ఏమాత్రం తర్క బద్ధంగా లేదు. స్తంభం పైన ఉంచబడిన సర్పపు ప్రతిమకు, నేను దాన్ని చూడడానికి మధ్య ఏ సంభందమైనా ఉన్నదా? దాన్ని చూడగానే నా శరీరంలో ఉన్న సర్పం విష ప్రభావం తగ్గి పోతుందా? సైన్సు పరంగా, వైద్య పరంగా, తర్కబద్ధంగా, ఇది వెర్రి మాట! ఐతే, మీరీ పని చేస్తే అద్భుతం చేస్తానని దేవుడన్నాడు."

దీనిని చూస్తున్న కొందరు ప్రజలు ఇప్పుడు, "చూడండి, అనేక ఏళ్ళ క్రితం యేసు చనిపోయాడన్నారు. రెండు వేల ఏళ్ళ క్రితపు యేసు మరణానికీ, నాకూ సంబంధమేమిటి? ఏమిటి సంబంధం? దేవుడు సంబంధమేర్పరుస్తాడు. ఈ రోజు కొందరు ప్రజలు క్రీస్తు వైపుకు చూస్తూ ఉండవచ్చు. విశ్వాసంతో క్రీస్తును చూస్తుండవచ్చు. స్తంభంపైన కాక, సిలువ పైనున్న క్రీస్తును వారు చూస్తున్నందు వలన, చనిపోయి, తిరిగి లేచి పరలోకానికి ఎక్కి పోవడం చూసి మాకు ఆ రక్షణ కావాలని" అడుగుతున్నారు. వీరిప్పుడు నీటి మంతులుగా తీర్చబడడమే కాకుండా- దీనిని గురించి గత ప్రోగ్రామ్లో లోతుగా చర్చించాము. మరొకటి కూడా జరుగుతుంది. వారి హృదయంలో గొప్ప అద్భుతం జరుగుతుంది. వారు, "నాకిది అర్థం కాలేదు, ఐతే అది జరిగింది" అంటారు. అదే నూతన జన్మ.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ ప్రోగ్రామ్ను చూస్తున్న మీరు నికోదేములా ఉన్నారేమో. మీరు భక్తి పరులు. నిబంధనల్ని పాటించినా మీలో నిజంలేదు. Erwin, క్రొత్త జన్మ అద్భుతం కోరుకుంటున్న వారి కోసం మీరు ప్రార్థించాలి. దైవ సహాయం కోరుతున్నారు. మీరు ప్రార్థించండి.

డా. ఎర్విన్ లట్జెర్. : జాస్, దీనిని చూస్తున్న ప్రజలలో కొందరు, "నిజమే. ఐతే, నేను ఎక్కువ పాపం చేసానని" చెబుతుండవచ్చు. నీవు చేసిన ఘోర పాపాలు, నేరాలు ఇక్కడ సమస్య కాదు. యేసు సిలువపై చేసిన పనిలోని అద్భుతం సౌందర్యం, పరిపూర్ణతను నీవు అర్ధం చెసుకుంటావా అనేదే సమస్య. విశ్వసించాలి అనుకునే వారెవ్వరూ తప్పిపోకూడదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : నిజమే.

డా. ఎర్విన్ లట్జెర్. : ప్రార్దిద్దాం. తండ్రీ, యేసు మా కోసం చనిపోవుటకై వచ్చినందుకు వందనములు. సిలువపై నున్న ఆయనను విశ్వసించిన వారు కూడా రక్షణ పొందినందుకు వందనాలు. పునరుత్థానుడైన క్రీస్తును చూచినందున నేడు పలువురు నూతనంగా జన్మించాలని మేము ప్రార్థన చేస్తున్నాము. ఈ విధంగా ప్రార్థించేందుకు వారికి శక్తిని దయచేయండి. "దేవా! నేను పాపినని తెలుసు. నన్ను నేను రక్షించుకోలేను. పాపపు వ్యాధి నా శరీరంలోకి దూరి, మనసును పాడు చేసింది. ఐతే యిప్పుడు క్రీస్తువైపు చూస్తున్నాను. నా పాపాల్ని మోసిన వానిగా ఆయనను, నా సొంత రక్షకునిగా అంగీకరించాను. దేవా, వీరికి నిత్యజీవపు విశ్వాసాన్ని ప్రసాదించండి. యేసునామంలో". ఆమెన్.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : Erwin, గొప్ప ప్రార్థన. వచ్చే వారం ఈ ప్రోగ్రాంను కొనసాగిద్దాం. వచ్చే వారం దేనిని బోధిస్తారు?

**డా. ఎర్విన్ లట్జేర్. :** జాన్, నేను 99 సార్లు రక్షణ పొందానని చెప్పిన వ్యక్తిని గురించి చర్చిస్తాం. మనం నిత్యకాలానికి రక్షణ పొందామనే సంగతిని తెలుసుకో గలమా లేదా అనే అంశాన్ని గురించి మాట్లాడు కుందాం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అందరూ దీన్ని తెలుసుకోవాలను కుంటున్నారు. తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**